# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

www.suryaa.com

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

మంగళవారం 26 నవంబర్ 2024 , పేజీలు 07


## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి



### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 25, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, హరికృష్ణతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. సి.ఐ.టి.యు. జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ తన దరఖాస్తులో లక్షెట్టిపేట మండలంలోని చెరువు ఎఫ్. టి. సి., బఫర్ జోన్ పరిధిలో నిర్మించిన అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. జన్నారం మండలం పొనకల్ గ్రామానికి చెందిన జూల రాజన్న తాను ధరణి పోర్టల్ లో చేసుకున్న దరఖాస్తును త్వరగా పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం టేకుమట్ల గ్రామానికి చెందిన గాడిపెల్లి సుధాకర్ ఇందారం ఓపెన్ కాస్టులో ముంపునకు గురైన తన భూమికి సంబంధించి నష్టపరిహారం ఇప్పించాలని అర్జీ సమర్పించారు. లక్షెట్టిపేట మండలం గుల్లకోట గ్రామానికి చెందిన మల్లేశం తమ గ్రామానికి మిషన్ భగీరథ నీటి కొరకు పైప్ లైన్లు, నల్ల కనెక్షన్లు ఇచ్చారని, నీటిని అందించాలని.... మిగితా..2లో





## గిరి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి




- ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి
- పాఠశాలకు విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరయ్యేలా చూడాలి
- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**తిర్యాణి నవంబర్25 సూర్య మేజర్ న్యూస్**

గిరి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు తిర్యాని మండలంలోని మంగి ఆశ్రమ పాఠశాలతో పాటు గుండాల హెల్త్ సెంటర్ను సోమవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించి, అధికార పార్టీ నాయకులతో కలిసి మంగి, గుండాల రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మంగిలోని ఆశ్రమ పాఠశాల మిగితా..2లో

## బొగ్గు గనులలో ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి పర్యటన

**శ్రీరాంపూర్, నవంబర్ 25, సూర్య మేజర్ న్యూస్:**

ఉమ్మడి అదిలాబాద్, కరీంనగర్, మెదక్, సిద్దిపేట, ఎమ్మెల్సీ అభ్యర్థి (ఆల్ఫోర్స్) నరేందర్ రెడ్డి, కోల్ బెల్ట్ పరిసర ప్రాంతాల్లో సోమవారం, సుడిగాలి పర్యటన చేశారు. ఇందారం క్రాస్ రోడ్



నుండి ఉదయం 6 గంటలకు సుమారు 100 బైక్లతో, ఆర్కే న్యూటెక్ మైన్ను సందర్శించినారు. గనిలో ఉన్న పట్టభద్రులందరికి, ఎమ్మెల్సీ ఓటు పైన అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సింగరేణి బొగ్గు గనుల ప్రధాన సమస్యలైనా, సింగరేణిలో ఇన్కమ్ టాక్స్ తగ్గించాలని, సింగరేణిలో నూతన బొగ్గు గనుల ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెత్తుల రాజేంద్రపాణి, జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, ఆల్ ఫోర్స్ జోనల్ ఇంచార్జ్ శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రెగల్ల ఉపేందర్, జిల్లా కోశాధికారి కృష్ణారెడ్డి, మైదం రామకృష్ణ ,ఉట్ల సత్యనారాయణ , అంబాల రాజ్ కుమార్, యూత్ నాయకులు శ్రవణ్ ,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ నవంబర్ 25, సూర్య మేజర్ న్యూస్**



ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, రెండు పడక గదుల ఇండ్లు వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మిగితా...2లో

## ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్


**మంచిర్యాల,నవంబర్ 25, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని నస్పూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం నస్పూర్లో ఏర్పాటు చేసిన గాయత్రి బ్యాంక్ 50వ శాఖను జిల్లా సహకార అధికారి బి.సంజీవరెడ్డి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, బ్యాంక్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వనమాల శ్రీనివాస్లతో కలిసి ప్రారంభించారు. మిగితా..2లో



## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే




**ఆసిఫాబాద్ ప్రతినిధి 25 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మొదటి పేజీ తరువాయి...

కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాజీపేట మండలం గుల్లపహాడ్ గ్రామానికి చెందిన కుంరం విజయలక్ష్మి తాను 2018లో ముత్యంపల్లి అంగన్వాడి కేంద్రం-1 కొరకు జరిగిన నియామకాలలో ఎంపిక అయ్యానని, ఈ విషయమై విచారణ జరిపి తనకు నియామక పత్రం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన మొహమ్మద్ యూసఫ్ హుస్సేన్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో మినీ డిస్నీల్యాండ్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసుకునేందుకు అనుమతించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం ఆదిల్పేట గ్రామానికి చెందిన గురుండ్ల గంగుబాయి తాను పత్తి పంటను సాగు చేయగా ఆన్ లైన్లో వరి పంట అని నమోదు కావడంతో తాను పత్తిని విక్రయించలేకపోతున్నానని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కోటపల్లి మండలం వెంచపల్లి గ్రామానికి చెందిన వేల్పుల లింగక్క తనకు గ్రామ శివారులో భూమి ఉందని తనకు పంట రుణం, రైతుబంధు వర్తింపచేయాలని కోరుతూ ఆర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణంలో గర్మిళ్ల ప్రాంతానికి చెందిన జెరి భానుమతి తనకు గల భూమికి సంబంధించి నూతన పాసు పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చెన్నూర్ పట్టణంలోని వీధి కుమ్మరి బొగుడ ప్రాంతానికి చెందిన సర్వర్ ఉన్నిసా బేగం ఈ సంవత్సరం ఆగస్టు, సెప్టెంబర్ నెలలో కురిసిన భారీ వర్షాల కారణంగా తమ ఇల్లు మొత్తం కూలిపోయి ఇంటిలోని విలువైన సామాగ్రి పూర్తిగా ధ్వంసం అయిందని, తమకు నష్టపరిహారంతో పాటు ఇల్లు నిర్మించుకునేందుకు ఇందిరమ్మ పథకం క్రింద ఆర్థిక సహాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మొదటి పేజీ తరువాయి...



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంక్ శాఖ వినియోగదారుల ఆర్థిక ప్రగతికి చేయూత అందించాలని, 2000 సంవత్సరంలో స్థాపించబడిన గాయత్రి బ్యాంకు మల్టీస్టేట్ బ్యాంక్గా 2939.45 కోట్ల రూపాయల వ్యాపారాన్ని సాధించి 50 శాఖలతో ముందుకు సాగుతుందని, ఆర్థిక క్రమశిక్షణతో ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని తెలిపారు. జిల్లా సహకార అధికారి మాట్లాడుతూ 24 సంవత్సరాల కాలంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా 50 శాఖలతో, 7 లక్షల 39 వేల మంది వినియోగదారులను కలిగి ఉండి అన్ని విధాలుగా అభివృద్ధిని సాధించిందని అన్నారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకు యందు మొబైల్ బ్యాంకింగ్, ఎ.ఇ.పి.ఎస్., యు.పి.ఐ., ఎ.టి.ఎమ్. సేవలు, ఆర్.టి.జి.ఎస్. వంటి సాంకేతిక సేవలతో పాటుగా నిరక్షరాస్యులకు సహాయకంగా ఉండేందుకు ప్రత్యేక హెల్ప్ డెస్కన్ను ఏర్పాటు చేయడం, ఖాతాదారులకు అవసరమైన ఫోటో, జిరాక్సును బ్యాంకు యందే ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ సామాన్య, మధ్య తరగతి, వర్తక, వాణిజ్య వర్గాల ప్రజలకు కార్పోరేట్ బ్యాంకులకు ధీటుగా సేవలందించడమే బ్యాంక్ ముఖ్య ఉద్దేశ్యమని, అధునాతన డిజిటల్ సేవలను అందిస్తున్నామని, గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతా ద్వారా 1 లక్ష రూపాయల ప్రమాదభీమా సౌకర్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ బింగి తిరుపతి, బ్యాంక్ జనరల్ మేనేజర్ శ్రీలత, సంబంధిత అధికారులు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆల్ఫోన్స్ పాఠశాలలో ఘనంగా స్పోర్ట్స్ & కల్చరల్ మీట్

**రామకృష్ణాపూర్, నవంబర్ 25, సూర్య మేజర్ న్యూస్.**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల బిఎల్ ఆల్ఫోన్స్ కాన్వెంట్ ఉన్నత పాఠశాల యందు 2024- 25 అన్యువల్ స్పోర్ట్స్&కల్చరల్ మీట్ కార్యక్రమం సోమవారం ఉదయం నిర్వహించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ చేతుల మీదుగా ప్రారంభించి జ్యోతి ప్రజ్వలన చేశారు,




అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు సైన్స్ ఫెయిర్, సైన్స్ ఎగ్జిబిషన్ తిలకించి విద్యార్థులను అభినందించారు,విద్యార్థులందరూ పాటలు డాన్స్ వివిధ సంస్కృతిగా కార్యక్రమాలలో తమ ప్రతిభను పెంపొందించుకోవాలని తెలియజేశారు,తన ఉపన్యాసం ద్వారా పాఠశాల యాజమాన్యానికి ఉపాధ్యాయులకు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియపరిచారు, ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సిస్టర్ జీనారోస్ ప్రధాన ఉపాధ్యాయురాలు సిస్టర్ బేసి,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గిరి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

మొదటి పేజీ తరువాయి...



విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలని పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి సూచించారు. పాఠశాలకు సంబంధించిన ఎలక్ట్రిసిటీ మరమ్మత్తులని నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా విద్యార్థులకు మంచినీటి సౌకర్యాన్ని కల్పించే విధంగా పాఠశాల ఆవరణంలో నిర్మించిన మిషన్ భగీరథ ట్యాంకు వెంటనే నీటి మోటర్ను అమర్చి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారి కృష్ణ తేజను ఆదేశించారు. మంగిలో విధులు నిర్వహించే ఏఎన్ఎం సక్రమంగా విధులకు హాజరు కావడం లేదని



గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. మంగిలోని సబ్ సెంటర్కు మరమ్మత్తులు నిర్వహించి, ఏఎన్ఎం ఇక్కడే ఉండి విధులు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కలెక్టర్ కోరారు. అదేవిధంగా మంగిలోని కోలం కూడాకు వెళ్లే దారిలో కల్వర్టు నిర్వహించాలని మాజీ సర్పంచ్ బోజ్జీరావు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు దానికి కలెక్టర్ సానుకూలంగా స్పందించారు మంగిలో అదనంగా అంగన్వాడి భవనాన్ని నిర్మించాలని గ్రామస్తులు కోరారు. అనంతరం మంగి నుండి మాణిక్య పూర్ జెడ్పి రోడ్డు వరకు మంగి రోడ్డు ను పరిశీలించారు. అనంతరం గుండాల రోడ్డును పరిశీలిస్తూ గుండాల గ్రామంలోని సబ్ సెంటర్ ని తనిఖీ నిర్వహించారు. సబ్ సెంటర్లో అవసరమైన సామాగ్రిని వెంటనే అందించాలని తిర్యాని ఎంపీడీవో మల్లేష్ ను ఆదేశించారు. మంగిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్తో పాటు ఏఎన్ఎం ఆశ వర్కర్లు క్రమం తప్పకుండా విధులకు హాజరై గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. మార్మూల గ్రామాల రోడ్ల నిర్మాణం కోసం 4 కోట్ల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. త్వరలోనే అడవి శాఖ అధికారులతో మాట్లాడి రోడ్ల పనులు ప్రారంభమయ్యే విధంగా చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. మొట్టమొదటిసారి గుండాల గ్రామాన్ని సందర్శించినందుకు గ్రామస్తులు కలెక్టర్ వెంకటేష్ ను సన్మానించారు. తిర్యాని మండల కేంద్రంలో జంగుబాయి మండల సమైక్య కార్యాలయం వద్ద స్వయం సహాయక సంఘాల మహిళలతో మాట్లాడి మహిళా సంఘాల ద్వారా మహిళలంతా ఆర్థిక అభివృద్ధి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్లమెంట్ నాయకురాలు సుగుణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాజి అనిల్ గౌడ్, డిడి రమాదేవి, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రభాకర్, డిఈ రాజన్న, ఏ టి డి ఓ చిరంజీవి ఎంపీడీవో మల్లేష్, తాసిల్దార్ సూర్య ప్రకాష్ ఎస్సై తీగల మాధవ్ గౌడ్, ఏఈ సువాస్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కృష్ణ తేజ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిత్తారి సాగర్, అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

మొదటి పేజీ తరువాయి...





శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల వారీగా ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటికి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరుచాలని ఆదేశించారు. దరఖాస్తుదారులకు పరిష్కారానికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత అధికారులంతా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేటట్లు చూడాలన్నారు. ఇప్పటికే జిల్లాలో దాదాపు 95 శాతానికి పైగా సమగ్ర ఇంటింటి సర్వే పూర్తి చేసినట్లు తెలిపారు. సర్వే వివరాల డాటా ఆన్లైన్ నమోదు కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఈ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. షిఫ్టుల వారీగా డాటా ఆన్లైన్ నమోదు ప్రక్రియను చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ వసతి గృహాలను ప్రత్యేక అధికారులు నిరంతరం తనిఖీ చేయాలని ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయండి

### - సకాలంలో రైతులకు బిల్లుల చెల్లింపులు జరగాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ,నవంబర్ 25, సూర్య మేజర్ న్యూస్**

వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.సోమవారం నిర్మల్ గ్రామీణ మండలం రత్నాపూర్ కాండ్లి గ్రామ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్‌తో కలిసి ఆమె



తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా వేగవంతంగా పూర్తిచేయాలన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలను కల్పించాలన్నారు. రైతుల నుంచి ధాన్యాన్ని సేకరించిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియను పూర్తిచేసి,ధాన్యానికి సంబంధించిన రసీదుని ఇవ్వాలన్నారు. కొనుగోలు కేంద్రంలో నిర్వహిస్తున్న రిజిస్టర్లను తనిఖీ చేసి పలు కీలక సూచనలు చేశారు. అన్ని రకాల రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలన్నారు. కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే రైతుల నుంచి వారి ఖాతాల్లో డబ్బులు జమ చేసేందుకు గాను వారి ఆధార్,బ్యాంక్ పాస్ పుస్తకాల జిరాక్స్ కాపీలను తీసుకోవాలన్నారు. సకాలంలో రైతులకు బిల్లుల చెల్లింపులు జరగాలని సూచించారు.ప్రభుత్వ నిబంధనలో మేరకు మాత్రమే ధాన్యం తూకం వేయాలన్నారు. అవసరమైన గన్నీ బ్యాగులు, టార్పాలిన్ అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్యాడీ క్లీనింగ్ యంత్రాల ద్వారా వరి ధాన్యాన్ని శుభ్రపరచడం ద్వారా తరుగు రూపంలో నష్టం రాదని కలెక్టర్ రైతులకు సూచించారు. కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఏవైనా సందేహాలు, ఫిర్యాదులు ఉన్నట్లయితే సహాయ కేంద్రానికి ఫోన్ ద్వారా సంప్రదించవచ్చున్నారు. ధాన్యపు లారీలను వెంట వెంటనే గోదాములకు తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ కిరణ్ కుమార్, డిఎం వేణుగోపాల్, డిసిఓ రాజమల్లు, తహసిల్దార్ సంతోష్,ఎంపిడిఓ గజానంద్, అధికారులు, రైతులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

### - రైతు సంక్షేమం దిశగా కాంగ్రెస్ పాలన

### - యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాందేని వెంకటేష్

**లక్సెట్టిపేట,నవంబర్ 25,సూర్య మేజర్ న్యూస్**

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, రైతు సంక్షేమం దిశగా సీఎం రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతుందని యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రాందేని వెంకటేష్ అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 7, 8వ వార్డ్‌లో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చివరి వరి గింజ వరకు వడ్లను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులెవరు ఆందోళన చెందకూడదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వడ్డేపల్లి రాయలింగు, 8వ వార్డ్ కౌన్సిలర్ రాందేని వెంకటేష్, దుమ్మని లచ్చన్న,రాందేని తిరుపతి, అంకతి కిషన్,వడ్డేపల్లి మల్లేష్, రాందేని చిన్న వెంకటేష్, మెప్మా సిబ్బంది, హమాలీలు పాల్గొన్నారు.



## గిరిజనుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**ఉట్నూర్ నవంబరు 25 సూర్య మేజర్ న్యూస్**

గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఐటీడీఏ ఏపీవో వసంతరావు సంబంధిత అధికారులకు తెలిపార. సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుండి



వచ్చిన ప్రజల సమస్యల అర్జీలను స్వీకరించారు. ఇంద్రవెల్లి మండలం వాడగావు గ్రామానికి చెందిన విజయలక్ష్మి తనకి ఏదైనా ఉద్యోగం ఇప్పించమని ,ఉట్నూర్ మండలం చిన్నూగూడ గ్రామానికి చెందిన దుర్గ బాయి తనకు వర్ధాప్య పెన్షన్ మంజూరు చేయించామని ,ఇచ్చోడా మండలం దుప్పర్వేట్ గ్రామానికి చెందిన విలాస్ తనకి జిరాక్స్ సెంటర్ కొరకు లోన్ కల్పించామని కోరారు.పింఛన్, రెండుపడక గదుల ఇండ్లు, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని ప్రజలు దరఖాస్తులు సమర్పించారు. సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈప్రజావాణిలో ఏపిఒ పివిటిజి మెస్రం మనోహర్, పీహెచ్ఓ సందీప్ కుమార్, పేసా కోఆర్డినేటర్ వసంతరావు , డిపిఒ ప్రవీణ్, మేనేజర్ లింగు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## షీటీమ్స్ తో మహిళలకు, బాలికలకు భద్రత, భరోసా

### -మంచిర్యాల జిల్లా షి టీమ్ యస్.ఐ-వి హైమ.

**మంచిర్యాల టౌన్,నవంబర్ 25,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా షి టీమ్ సోమవారం పట్టణం లోని తెలంగాణ మైనార్టీ స్కూల్, జూనియర్ కళాశాలలో మహిళ రక్షణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా షి టీమ్ సిబ్బంది మాట్లాడుతూ షీ టీం నిర్వహించే విధులు,మానవ అక్రమ రవాణా,ఫోక్సో చట్టాలు,బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాలు,ఈవ్ టిజింగ్,టీ -సేఫ్ అప్లికేషన్ తదితర అంశాలు,సోషల్ మీడియా దాని పరిణామాలు వివరించారు.అలాగే సైబర్ క్రైమ్స్,సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930,డయల్ 100 ప్రాముఖ్యత,సమాజ రుగ్మతల గురించి,సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి,మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాలు,సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల పైన అవగాహన కల్పించారు.తెలంగాణ రాష్ట్రంలో షీ టీమ్స్ ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు.మహిళలు బాలికలు,విద్యార్థినిలు షీటీమ్స్ సేవలు వినియోగించుకోవాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు.ఎవరైనా వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100, రామగుండం షి టీమ్ నెంబర్ 6303923700 కు ఫిర్యాదు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా షి టీమ్ సిబ్బంది,కానిస్టేబుల్ శ్రావణ్ కుమార్,మహిళా కానిస్టేబుల్ జ్యోతి,పాఠశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

మొదటి పేజీ తరువాయి..

సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు తో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. చింతల మానేపల్లి మండలం కర్జెల్లి గ్రామానికి చెందిన చౌదరి ఓంకార్ తనకు దివ్యాంగుల పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలం ఎడవెల్లి గ్రామానికి చెందిన రాథోడ్ సునీత తన భర్త మరణించినందున తనకు వితంతు పింఛన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చింతల మానేపల్లి మండలం కర్జెల్లి గ్రామానికి చెందిన రైతులు తమ చేనులోకి వెళ్లేందుకు దారి సౌకర్యం కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కెరమెరి మండల కేంద్రానికి చెందిన ఆత్రం నేహ తనకి మోడి గ్రామంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మున్సిపల్ పరిధిలోని నూర్ నగర్ వాసులు తమ కాలనీలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తూ పోచమ్మ గుడి వరకు రోడ్డు వేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. సిర్పూర్-యు మండలం ధనోర(పి) గ్రామానికి చెందిన రాథోడ్ ప్రియాంక తనకు ఆశ కార్యకర్త ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ పట్టణంలోని జనకాపూర్ వార్డుకు చెందిన కొండ మల్లయ్య తనకు ఉపాధి హామీ పథకంలో పని చేసిన కాలానికి డబ్బులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన పబ్బ స్రవంతి తనకు రావలసిన రైతు రుణమాఫీ డబ్బులు తన ఖాతాలో జమ చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. వాంకిడి మండలం ఖమాన గ్రామానికి చెందిన లోబడే దేవాజి తనకు వృద్ధాప్య పింఛన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, తహసిల్దారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలని జూమ్ విధానం ద్వారా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శిశు మందిర్ పాఠశాల విద్యార్థులకు ప్రత్యక్ష బోధన

**భైంసా రూరల్,నవంబర్ 25,సూర్య మేజర్ న్యూస్**



భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ సుభద్ర నిలయం, పులేనగర్ పాఠశాల 4వ తరగతి విద్యార్థులు సోమవారం వారి పాఠ్యాంశంలోని ప్రాక్టికల్ లో భాగంగా భైంసా మండలం మాటేగాం టోల్ ప్లాజా వద్ద గల శ్రీ భాగ్య భూమి నర్సరీకి క్షేత్ర పర్యటనకు వెళ్లారు.ఈ సందర్భంగా నర్సరీ నిర్వాహకులు సట్ల నరేష్, విజిగిరి మాధవ్ పాఠశాల విద్యార్థులకు నర్సరీలో ఉన్న వివిధ రకాల పూలమొక్కల పెంపకం గురించి వివరించారు.అనంతరం విద్యార్థులు ఇటుక బట్టి వద్దకు వెళ్లి ఇటుకల తయారీ,ఇటుక బట్టి నిర్మాణానికి ఉపయోగించే పనిముట్లు,వారి జీవన విధానం, కష్టనష్టాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ ప్రత్యక్ష బోధన విధానం ద్వారా తాము చదివిన విషయాలను గుర్తించుకోగలుగుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎస్.అనిత,కే.సంగీత,జి.గంగామణి తదితరులు పాల్గొన్నారు.

## మాల ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో

### - మాలల సింహగర్జన పోస్టర్ల ఆవిష్కరణ

**కాసిపేట, నవంబర్ 25, సూర్య మేజర్ న్యూస్:**

కాసిపేట మండల కేంద్రంలో మాలల సింహగర్జన గోడప్రతులను అంబేద్కర్ విగ్రహం వద్ద మాలల జేఏసీ కన్వీనర్ తొగరి సుధాకర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. తదుపరి వారు మాట్లాడుతూ డిసెంబర్ 1న హైదరాబాద్ లో నిర్వహించనున్న మాలల భారీ బహిరంగ సభకు భారీ ఎత్తున మాల సోదరులు తరలిరావాలని ఎస్సీ వర్గీకరణను ఉపసంహరించు కోవాలని మాలల ఐక్యతను చాటాలని అన్నారు.మాలలందరు ఒక్కతాటిపై వచ్చి హక్కులను సాధించాలని, బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్లు జూపాక సుధీర్ దాసరి వెంకట రమణ, గజెల్లి లక్ష్మణ్,కుంభాల రాజేష్, కూన రవి కుమార్,పొట్ట మధుకర్, పలిగిరి కనకరాజు, భూపెల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

మంగళవారం 26 నవంబర్ 2024

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మందమర్రి, నవంబర్ 25, సూర్య మేజర్ న్యూస్.**

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం మందమర్రి మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించి



తరగతి గదులు, వంటశాల, మూత్రశాలు, రికార్డులు, ఆహార సామాగ్రి నిల్వల రికార్డులు పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యే దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. కాసేపు విద్యార్థులతో మాట్లాడి విద్యా బోధన ఎలా జరుగుతుందో తెలుసుకున్నారు. వార్షిక పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో పలు రికార్డులు పరిశీలించారు. ధరణి పోర్టల్ లో వచ్చిన దరకాస్తులను త్వరితగతిన పరిశీలించి పరిష్కరించాలని తహసీల్దారు సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ సతీష్ కుమార్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గిరి గ్రామాల కష్టాలను తీర్చడానికే కాంగ్రెస్ ప్రభుత్వం

## -పార్లమెంటు నాయకురాలు ఆత్రం సుగుణ

**తిర్యాణి ,నువంబర్ 25సూర్య మేజర్ న్యూస్**

మార్ముల ప్రాంతాల్లోని గిరి గ్రామాల ప్రజల కష్టాలను తీర్చడానికే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని పార్లమెంటు నాయకురాలు ఆత్రం సుగుణ అన్నారు. సోమవారం రోజున జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే జిల్లా నాయకులు అనిల్ గౌడ్ తో కలిసి తిర్యాణి మండలంలోని మారుమూల గ్రామాల రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిత్తారి సాగర్ ఇంట్లో ఏర్పాటు చేసిన




విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గిరి జన గ్రామాల్లో రోడ్ల సౌకర్యాన్ని కల్పించనున్నట్లు పేర్కొన్నారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు సీతక్క కూడా అతి త్వరలో తిర్యాణి మండలానికి రానున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఆ సందర్భంలో మంత్రి సీతక్క రోడ్లను పరిశీలించి మంచి నిర్ణయం తీసుకుంటుందని ఆశ భావం వ్యక్తం చేశారు. మార్బుల గ్రామాలకు రోడ్ల ఏర్పాటు చేసే క్రమంలో కొద్దిగా అడవి శాఖకు సంబంధించిన ఇబ్బందులు ఉన్నప్పటికీ వాటిని అధిగమించడానికి క్షేత్రస్థాయిలో ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఆమె తెలిపారు. మారుమూల గిరిజనుల అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిత్తారిసాగర్, మాజీ సర్పంచ్ కొట్నాక గణపతి, మండల యూత్ అధ్యక్షులు పున్నం కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు పడిగేల అమర్, సోషల్ మీడియా అధ్యక్షులు బొక్కెనపల్లి కిరణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు అంకతి శ్రావణ్, రాహుల్, పెరుమండ్ల రంజిత్ గౌడ్, మ్యన రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో

## విద్యుత్ శాఖ అన్ మ్యాన్డ్ కార్మికుడి మృతి

**ఉట్నూర్,సూర్య మేజర్ న్యూస్**

ఉట్నూర్ మండలంలోని శ్యామా నాయక్ తాండకు చెందిన జాదవ్ భిక్కు ఆర్థిక ఇబ్బందులతో విషం తాగి మరణించారు. ఈసందర్భంగా ఉట్నూర్ మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ సబ్ స్టేషన్ లో అన్ మ్యాన్ కార్మికుడిగా పని చేస్తున్న భిక్కు కొన్నిరోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. అలాగే ఆర్తిక సమస్యలు ఏక్కువ కావటంతో మనస్థాపం చెంది ఇటీవల విషం తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. దీంతో ఆదిలాబాద్ లోని రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. దింతో వారి కుటుంబసభుల రోదనలు మిన్నంటాయి. వారి గ్రామంలోనూ విషాదచాయలు అలముకున్నాయి.

## కౌలు రైతులకు న్యాయం చేయాలని

## ఎమ్మెల్యే కు వినతిపత్రం

**భైంసా రూరల్,నవంబర్ 25,సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం కౌలు రైతులకు న్యాయం చేయడం లేదని రైతుల పక్షాన అసెంబ్లీలో తమ గళాన్ని వినిపించాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ కు



రైతు స్వరాజ్య వేదిక నాయకులు వినతి పత్రాన్ని అందించారు.సోమవారం తన నివాసంలో కలిసి రైతుల సమస్యలపై మాట్లాడారు.కౌలు రైతులకు ఎల్ ఈ సి కార్డులతో పాటు,రైతు భరోసా పథకం వర్తించేటట్లు చూడాలన్నారు. రాష్ట్రంలో లక్ష 17వేల కౌలు రైతులు ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం వారికి అన్యాయం చేస్తుందన్నారు. ఇప్పటివరకు రైతాంగానికి రైతు భరోసా నిధులు అందడం లేదని ఈ విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించాలన్నారు. అదేవిధంగా 50 శాతం మంది రైతులకు ఇప్పటికి రుణమాఫీ రావడం లేదని, దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అందరికీ రుణమాఫీ అందేలా చూడాలని వారు కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ మాట్లాడుతూ రైతాంగ సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడుతానని, రైతులకు న్యాయం చేసే వరకు పోరాడుతానన్నారు. కార్యక్రమంలో రైతు స్వరాజ్య వేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న, రైతులు మాణిక్ రావ్, లస్మన్న, కిస్టు, సతీష్, వెంకటేష్, వివేకానంద తదితరులు ఉన్నారు.

## పులి దాడిలో మరణించిన

## పశువులకు నష్టపరిహారం అందజేత

**పెంచికల్పేట్,నవంబర్ 25, సూర్య మేజర్ న్యూస్.**




పెంచికల్పేట్ రెంజి పరిధిలో నవంబర్ మొదటి వారంలో పెద్దపులి దాడిలో మరణించిన పశువుల యజమానులకు(సిడం కిషన్ రావు, గుండెపల్లి 20000/- ఆత్రం విష్ణు కమ్మర్గాం-14000/-) ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అనిల్ కుమార్ చేతుల మీదుగా శుక్రవారం నష్టపరిహారం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ ఓ లు అస్మ, జగన్మోహన్ గౌడ్, ఎఫ్ బి ఓ లు విజయలక్ష్మి, శ్రావణ్, సతీష్, లచ్చన్న, మరియు మహేష్ పాల్గొన్నారు

## నూతన ఎస్.ఐ సన్మానం చేసిన లింగాపూర్ గ్రామస్తులు

**జైనూర్ నవంబర్ 25 సూర్య మేజర్ న్యూస్**

లింగాపూర్ మండల నూతన ఎస్.ఐగా బాధ్యతలు స్వీకరించిన సి.హెచ్.గంగన్న సోమవారం లింగాపూర్ పోలీస్ స్టేషనులో గ్రామ పెద్దలు,యువకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు.ఈ సందర్భంగా జాటోత్ దవిత్ కుమార్ మాట్లాడుతూ.నూతన ఎస్.ఐగా సి.హెచ్.గంగన్న లింగాపూర్ మండలానికి సబ్ ఇన్స్పెక్టర్గా రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రజల సంక్షేమం కోసం మండలంలో తలెత్తే సమస్యలను ఎప్పటికప్పుడు పార్టీలకు అతీతంగా పరిష్కరించే విధంగా పాటుపడాలని కోరారు. సామాజిక సేవా పరంగా ప్రజలకు, రక్షణ రంగానికి వారధిగా నిలుస్తూ మండల ప్రజల సహకారంతో ఈ గిరిజన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో రాథోడ్ వినోద్ నాయక్, రాథోడ్ జైపాల్ రైతు అగ్రోస్ సభ్యులు, జాధవ్ సతీష్ సాక్షి పాత్రికేయులు, ఆడే అంబాజీ, దవనే విశ్వకాంత్, జాధవ్ మారుతీ తదితరులు ఉన్నారు.



## సమస్యను పరిష్కరించిన చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి చిత్రపటానికి పాలాభిషేకం

**రామకృష్ణాపూర్, నవంబర్ 25, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి మండలానికి ఇసుక ట్రాక్టర్లకు ఆన్లైన్ తీసుకువెళ్లడానికి అనుమతి ఇవ్వడంతో సోమవారం జండా ఊపి ప్రారంభించిన మందమర్రి మండల ట్రాక్టర్ అసోసియేషన్



అధ్యక్షులు పోలం సత్యం, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా ఆన్లైన్ ద్వారా ఇసుక నిలిపివేయడంతో నిర్మాణరంగం కుదేలై భవన నిర్మాణ కార్మికులు ట్రాక్టర్ యజమానులు డ్రైవర్లు కూలీలు రోడ్డున పడే పరిస్థితి దాపురించింది అట్టి విషయాన్ని చెన్నూరు శాసన సభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది అని ఇట్టి విషయాన్ని వారు అత్యవసర విషయంగా భావించి అధికారులతో, మంత్రులతో చర్చించి ఆన్లైన్ ఇసుక రవాణా అనుమతి ఇప్పించడం జరిగిందని అన్నారు, ఈ సమస్య పరిష్కారానికి పూర్తిస్థాయిలో సహకరించిన చెన్నూరు శాసన సభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి చిత్రపటానికి ట్రాక్టర్ అసోసియేషన్ తరపున పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలుపడం జరిగింది అని అన్నారు, ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు చిప్పరి శ్రీనివాస్. తిమ్మాపూర్ ఇన్చార్జి కోమ్మ సంతోష్ బుక్కలగుట్ట ఇన్చార్జ్ తన్నీరు సందీప్. మందమర్రి ఇంచార్జ్ శివకుమార్, యజమానులు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబరు1వ తేదీన నిర్వహించే

## మాలల సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ

రామకృష్ణాపూర్, నవంబర్ 25, సూర్య మేజర్ న్యూస్.

మాల, మాల ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో హలో మాల, చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణను సోమవారం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ పట్టణంలోని డా,,బి ఆర్ అంబెడ్కర్ విగ్రహానికి పూల మాల వేసి మాలల సింహ గర్జన పోస్టర్



ను ఆవిష్కరించిన మంచిర్యాల జిల్లా కన్వీనర్ తూగురి సుధాకర్, కో కన్వీనర్ పలిగిరి కనకరాజు పట్టణ అధ్యక్షులు నల్లాల మురళీ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు మంచిర్యాల జిల్లాలోని మాలలందరు ఏకమై ఇంటికొకరు చొప్పున డిసెంబర్ 1న మాలల సింహగర్జన సభకు హాజరై 30 లక్షల జనాభాతో మాలల సత్తా చూపించాలని అని అన్నారు, మాలల సింహ గర్జన సభను భారీ ఎత్తున విచ్చేసి విజయవంతం చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో కో- కన్వీనర్లు జూపాక సుదీర్, గజేల్లి లక్ష్మణ్, కుంభాల రాజేష్,భూపెల్లి మల్లన్న, పొట్ట మధుకర్, పలిగిరి కనకరాజు, బొజ్జ శరత్, మండల రవి కుమార్,జిల్లా గౌరవ అధ్యక్షులు బైరిమల్ల మోగిలయ్య, జిల్లా కార్యదర్శి గోకా శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాస్, సంకె లక్ష్మన్, మురళీ కృష్ణ, శ్రీనివాస్, గురవయ్య, రాయమల్లు, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ విద్యార్థిని శైలజ మృతి

**వాంకిడి నవంబర్ 25సూర్య మేజర్ న్యూస్**

కొమురంభీం జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుకుంటున్న చౌదరి శైలజ(14) హైదరాబాద్లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది.అక్టోబర్ 29న రాత్రి నుంచి విద్యార్థినులు ఒక్కొక్కరుగా వాంతులు, విరేచనాలతో అస్వస్థతకు గురై ఆసుపత్రి పాలు కాగా రెండు రోజుల వ్యవధిలోనే 60 మందికిపైగా ఆసుపత్రిలో చేరారు. శైలజతో పాటు మరో ఇద్దరు విద్యార్థినుల ఆరోగ్యం విషమించడంతో మంచిర్యాలలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. శైలజకు మొదట మంచిర్యాలలోనే వెంటిలేటర్పై చికిత్స అందించారు. అయిన ఆరోగ్యం కుదుట పడకపోవడంతో ఈ నెల 5వ తేదీన హైదరాబాద్లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. వెంటిలేటర్పై కొనసాగిస్తూనే డయాలసిస్ వైద్యం అందించారు. నిమ్స్ లో 21 రోజుల పాటు చికిత్స అనంతరం విద్యార్థిని శైలజ మృతి చెందింది.

### కుల గణన సర్వే ఆన్లైన్ ప్రక్రియ నుంచి

## ఉపాధ్యాయులను మినహాయించాలి

### - టిఎస్‌యుటిఎఫ్. జిల్లా అధ్యక్షులు ఎ.స్వామి

**బజార్ హత్నూర్,నవంబర్25,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో నిర్వహించిన టీఎస్ యుటిఎఫ్ మండల మహాసభను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ గత 15 రోజుల నుంచి



ఒక పూట పాఠశాల విధులు నిర్వహిస్తూ మరో పూట సర్వే చేసిన సందర్భంలో ఇప్పటికే ప్రాథమిక విద్య వెనుకబాటుకు గురైందని ,మళ్లీ సర్వే ఆన్లైన్ పేరిట కూడా ఉపాధ్యాయులకు విధులను కేటాయిస్తే పిల్లలు ప్రాథమిక విద్యకు దూరమయ్యే అవకాశం ఉందని ఆయన తెలియజేశారు. ప్రాథమిక ఉపాధ్యాయులకు పూర్తి కాలం బోధన చేసే వీలు కల్పించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రత్యామ్నాయంగా ప్రణాళిక శాఖ ద్వారా సూపర్వైజర్లతో ఆన్లైన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు. రాష్ట్రంలోని కేజీబీవీ మరియు యు ఆర్ ఎస్(సర్వ శిక్షా )సిబ్బంది అందరికీ కనీస వేతన చట్టం వర్తింపజేస్తూ మినిమం టైం స్కేల్ చెల్లించాలని, రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా అన్ని సెలవులు వర్తింపజేయాలని, కేర్ టేకర్లను నియమించాలని, హెల్త్ కార్డులను మంజూరు చేయాలని, సర్వీస్ లో మరణించిన ఉద్యోగులకు ఎక్స్గ్రేషియా చెల్లించాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఈ విషయమై పోరాట కార్యక్రమాన్ని రూపొందిస్తూ రాష్ట్ర కమిటీ ప్రభుత్వానికి ప్రాతినిధ్యం కూడా చేసిందని, మూడు దశల్లో పోరాటాల్లో భాగంగా ఈనెల 27, 28న మధ్యాహ్న భోజన సమయంలో నిరసన తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం. శ్యాంసుందర్, మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు బాబురావు, రాజేందర్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు రాజశేఖర్, బాధ్యులు మల్లయ్య, విజయ్ కుమార్, రవీందర్, సిడం రాజేందర్ , భరత్ కుమార్ మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ పట్టుదలతో ఉన్నత శిఖరాలు

### -పరీక్షలు అంటే భయం వీడాలి -అంకితభావంతో చదివితే అన్ని సాధ్యమే -పోటీ పరీక్షల నిపుణులు

### - గొడిసెల రమణ గౌడ్ అల్లం సాయి కృష్ణ

**బోథ్, నవంబర్ 25,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండలంలోని దన్నూరు బి గ్రామంలో గల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి చదివే విద్యార్థులకు సోమవారం రాష్ట్రస్థాయి పోటీ పరీక్షల నిపుణులు గొడిసెల రమణ గౌడ్ అల్లం సాయి కృష్ణ పబ్లిక్ పరీక్షలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నిపుణులు మాట్లాడుతూ కష్టపడి కాదు ఇష్టపడి చదవాలని అంకితభావంతో చదివితే సాధించడం సులభమని పేర్కొన్నారు. ముఖ్యంగా పరీక్షలు అంటే భయం వీడాలని క్రమ శిక్షణ పట్టుదలతో చదివి సమాజంలో ఉత్తమమైన పౌరులుగా మారాలని తెలిపారు. అలాగే ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ అమ్మానాన్నల ఉపాధ్యాయుల పేరు నిలబెట్టే విధంగా నడుచుకోవాలని సూచించారు. అంతేకాకుండా చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపునిస్తుందని గౌరవ మర్యాదలు చదువుకోవడం వల్లనే లభిస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావుల శంకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, షేక్ అలీ, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## వివాహ వేడుకలో సమాజ సేవకునికి ఘనంగా సన్మానం

**భైంసా టౌన్,నవంబర్ 25,సూర్య మేజర్ న్యూస్**

సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ చైర్మన్ డాక్టర్ సాప పండరి సమాజంలో నెలకొని ఉన్న



సమస్యలకు ప్రతిస్పందిస్తూ వాటి పరిష్కారానికై అశేష కృషి చేస్తున్నారు.అలాగే అనేక సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ ముఖ్యంగా విద్యార్థులకు "మత్తుకు-యువత చిత్తు"అనే కార్యక్రమం ద్వారా అనేక కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ,బాల్య వివాహాల నిర్మూలన,బాల కార్మికుల నిర్మూలన వంటి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఆయన చేసిన కృషికి గాను కుబీర్ మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త బచ్చువార్ రమ-రమేష్ దంపతులు తమ రెండవ కుమారుడైన ఆకాశ్-ప్రతిక్ష వివాహ వేడుకలో ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా డాక్టర్ సాప పండరి మాట్లాడుతూ సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ ఆదేశానుసారం సమాజంలోని ప్రతి అన్యాయాన్ని ప్రశ్నిస్తూ ప్రజల శ్రేయస్సుకై పాటుపడతానని తెలిపారు.అదేవిధంగా వేలమందిలో తనను సన్మానించడం సమాజ బాధ్యతను మరింత పెంచే విధంగా ఉందని తెలియజేసి సన్మానించిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్యార్థినిలకు స్వెట్టర్లను అందించిన ఉపాధ్యాయుల

**పెంచికల్‌పేట్, నవంబర్ 25,సూర్య మేజర్ న్యూస్**

పెంచికల్పేట్ మండలంలోని సోమవారం చెడ్వాయి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, ఉపాధ్యాయులు తంగడిపెల్లి రాకేష్ తల్లి శాంత, తండ్రి దత్తు మరియు చౌదరి వెంకటేష్ తండ్రి బాపు వారి స్మారకార్థం నలభై మంది విద్యార్థినిలకు స్వెటర్స్ఈ అంద చేశారు. కార్యక్రమ ముఖ్య అతిథి పిఆర్‌టియు-టిఎస్ జిల్లా అధ్యక్షులు ఏటుకూరి శ్రీనివాస్‌రావు, ప్రధానోపాధ్యాయులు టి రమేష్ బాబు. మరియు ఇతర అతిథుల చేతుల మీదుగా స్వెట్టర్లను అందించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి పిఆర్‌టియు-టిఎస్ జిల్లా అధ్యక్షులు ఏటుకూరి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ వాళ్ళ పెద్దవాళ్ళ జ్ఞాపకార్థం విద్యార్థినిలకు స్వెట్టర్లను అందించిన ఉపాధ్యాయులు తంగడిపెల్లి రాకేష్ మరియు చౌదరి వెంకటేష్‌ల దాతృత్వము అభినందనీయమన్నారు. శీతకాలం విద్యార్థినిల అవసరాన్ని దృష్టియందు ఉంచుకొని ఎక్కువ హాజరు శాతం ఉన్న 40 మంది విద్యార్థినిలకు స్వెట్టర్స్ అందించడం వారి సేవ తత్పరతను తెలుపుతుందని, విద్యార్థులందరికి ప్రోత్సహించేదిగా ఉంటుందని, ఇతర ఉపాధ్యాయులకు స్ఫూర్తి కలిగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మరియు పెంచికలపేట్ మండల విద్యాధికారి టి రమేష్ బాబు, అమ్మ అదర్శ పాఠశాల చైర్మన్ తార , దాతలు తంగడిపెల్లి రాకేష్ మరియు చౌదరి వెంకటేష్ పిఆర్‌టియు-టిఎస్ పెంచికలపేట్ మండల అధ్యక్షులు జి యాదగిరి , మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, చేడ్వాయి ప్రధానోపాధ్యాయులు అశోక్ చందర్ , మాజీ యంపిటిసి సభ్యులు సిహెచ్ సత్తయ్య , పంచాయతీ కార్యదర్శి సిహెచ్ రాకేష్ , గ్రామ పెద్దలు బాబు, ఇస్మాయిల్, వెంకటేష్, గౌతం, రవి, ఉపాధ్యాయులు ఐ సంతోష్‌కుమార్, యం రాజకమలాకర్ రెడ్డి, డి శిల్ప, సిహెచ్ సుమిత, స్వప్న, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.



## సఫారీలో కవ్వాల్ అందాలను తిలకించిన లక్షెట్టిపేట జడ్జి

**జన్నారం, నవంబర్ 25, సూర్య మేజర్ న్యూస్ :**

కవ్వాల్ అడవి అందాలను సఫారీలో సోమవారం లక్షెట్టిపేట సివిల్ జడ్జి మహమ్మద్ అసదుల్లా షరీఫ్ తిలకించారు. గోండుగూడ గేటు నుంచి సఫారీలో గోండు గుడ, పైడిపల్లి, బైసన్ కుంట,



నీలుగాయ్ కుంట, అల్లినగర్, మహమ్మదాబాద్, మల్యాల వాచ్ టవర్ లను సందర్శించారు. వాచ్ టవర్ పైకి ఎక్కి అడవి అందాలను చూసి సంతోషపడ్డారు. సఫారీలో వెళ్తున్న సమయంలో నీలుగాయి, అడవి పందులు, తదితర జంతువులు కనిపించడంతో వాటిని చూసి జడ్జి మహమ్మద్ అసదుల్లా షరీఫ్ తెగ సంబరపడిపోయారు. ఈ సందర్భంగా అసదుల్లా షరీఫ్ మాట్లాడుతూ దేశంలోనే కవ్వాల్ అడవులంటే ఎంతో ప్రసిద్ధిగాంచినట్లు ప్రచారం ఉందని అన్నారు. అడవులను వీక్షించడానికి ఇతర దేశాల నుంచి సైతం రావడం హర్షించదగ్గ విషయం అన్నారు. స్థానిక ఎఫ్ఆర్ఓ సుష్మారావును కవ్వాల్ అడవుల్లో జరిగిన అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డివిజన్ అటవీ సిబ్బంది ఉన్నారు.

## జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటిల్లో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**బెల్లంపల్లి, నవంబర్ 25, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా స్థాయి అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో




నిర్వహించిన అండర్ 8,10,12 సంవత్సరాల విభాగంలో బాలబాలికల అథ్లెటిక్స్ క్రీడా పోటీల్లో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు 8 సంవత్సరాల విభాగంలో బి.వరుణ్ కుమార్ 3వ తరగతి స్టాండింగ్ బ్రాడ్ జంప్ లో గోల్డ్ మెడల్ సాధించి, అదేవిధంగా 50 మీటర్ల పరుగు పందెంలో బ్రాంజ్ మెడల్ ను సాధించాడు. అండర్ 10 విభాగంలో యం. నిరూప్ 4వ తరగతి కిడ్స్ జావలిన్ త్రోలో బ్రాంజ్ మెడల్ సాధించాడు. అండర్ 12 విభాగంలో ఎన్ సహస్య 5వ తరగతి కిడ్స్ జావలిన్ త్రోలో సిల్వర్ మెడల్ ను సాధించింది. కృష్ణవేణి పాఠశాల డైరెక్టర్ ఈ రవి ప్రసాద్ మరియు ప్రిన్సిపల్ ఎం.రాజా రమేష్ లు క్రీడాకారులను మరియు వ్యాయామ ఉపాధ్యాయులు వి.మల్లేష్ యాదవ్, సల్పల సంతోష్ లను అభినందించారు.

## తెలంగాణ రాష్ట్ర పర్ధాన్ పురోహిత్ హిరసుక్క సంఘ ఉపాధ్యక్షులుగా గేడం సుభాష్

**తిర్యాణి నవంబర్ 25 సూర్య మేజర్ న్యూస్**

తిర్యాణి మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలోతెలంగాణ రాష్ట్ర పర్ధాన్ పురోహిత్ హిరసుక్క సంఘ ఉపాధ్యక్షులుగా గేడం సుభాష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ఎలక్షన్ ఇంచార్జులు సిడాం రాంకిషన్ తెలిపారు. రాష్ట్ర సంఘం తో పాటు జిల్లా మండల సంఘాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఏకగ్రీవంగా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సుభాష్ కు నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది అని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎలక్షన్ ఇంచార్జులు సిడాం రాంకిషన్, గోడం లక్ష్మణ్, సిడం గిరిజా, మేశ్రం శంకర్, గేడం వనిత, కనక విట్టల్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య
మంగళవారం 26 నవంబర్ 2024

## రైతులకు గన్ని బ్యాగులను అందుబాటులో ఉంచండి- ఆడే గజేందర్

**బోథ్, నవంబర్ 25,సూర్యమేజర్ న్యూస్**

బోథ్ వ్యవసాయ మార్కెట్ ను సందర్శించిన బోథ్ నియోజకవర్గా ఇన్చార్జ్ ఆడే గజేందర్ రైతులతో మాట్లాడె సమయంలో రైతులు గన్ని బ్యాగుల సమస్య ఉందని చెప్పడంతో వెంటనే మార్కెట్ డీఎం



కి ఫోన్ చేసి ప్రతి మార్కెట్ యార్డులో గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచాలని తెలిపారు.అదేవిధంగా రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా సోయా కొనుగోలు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి ,ప్యాక్స్ డైరెక్టర్లు రాజు యాదవ్ , ఉమేష్, మాజీ ఎంపీటీసీలు మహేందర్, షేక్,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ రమేష్ బత్తుల, సిరి చల్మా ఉప సర్పంచ్ అజీమ్, మండల ప్రధాన కార్యదర్శి రాజు,వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్,ఏఎంసీ డైరెక్టర్ అబ్రార్,సీనియర్ నాయకులు అబుద్,గడ్డల నారాయణ,గాజుల పోతన్న,భోజన్న, సాయన్న ,అసిఫ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## యూరినల్ సమస్యతో బాధపడుతున్న బాలునికి సహకారం

**ఆదిలాబాదు టౌన్,సూర్య మేజర్ న్యూస్**

మూత్ర సంబంధిత సమస్యతో ప్రాణపాయ స్థితిలో ఉండి రిమ్స్‌లో





చికిత్స పొందుతున్న బాలునికి మెరుగైన వైద్యం కోసం తన వంతు సహాయ సహకారాలు అందించిన యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రుపేష్ రెడ్డి,మూత్రంలో రక్తం వచ్చి అనారోగ్యానికి గురవుతూ ప్రాణాలు పోయే పరిస్థితి వచ్చింది దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ బాలుడు తల్లిదండ్రులకు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ పంపించేందుకు సమరుపేష్ రెడ్డి ఎంతో కృషి చేశారని తల్లిదండ్రులు అన్నారు. ఆ బాలుడు మెరుగైన వైద్యంతో ప్రాణాపాయం నుంచి బయటపడి ఇంటికి చేరుకున్నారు. తల్లిదండ్రులు కృతజ్ఞతా భావంతో బిలా మండలంలోని సాంగిడి గ్రామానికి పిలిచి శాలువాతో సత్కరించారు.

## క్రికెట్ మ్యాచ్‌ను ప్రారంభించిన మౌనిష్ రెడ్డి

**ఆదిలాబాదు,సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని డైట్ మైదానంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న ఆదిలాబాద్ క్రికెట్ లీగ్‌లో భాగంగా దేవాపూర్ మరియు బ్లూ స్టార్ క్రికెట్ టీం ల మధ్య జరిగిన మ్యాచ్



కి ముఖ్య అతిథిగా హాజరై టాస్ వేసి మ్యాచ్ ప్రారంభించిన సామజిక కార్యకర్త ముడుపు మౌనిష్ రెడ్డి అంతకు ముందు క్రీడా కారులను పరిచయం చేసుకొని దేవాపూర్ టీం కి స్పాన్సర్ గా కూడా వ్యవహారించారు.

## రైల్వే కార్మికుల హక్కుల సాధన కోసం దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్‌కు ఓట్లు వేసి గెలిపించాలి

### - దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ సికింద్రబాద్ డివిజనల్ సెక్రటరీ పి.రవీందర్ పిలుపు.

**బెల్లంపల్లి, నవంబర్ 25, సూర్య మేజర్ న్యూస్:**

దేశంలో రైల్వే కార్మికుల హక్కుల పరిరక్షణకు పోరాడుతున్న



దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ కు రైల్వే కార్మికులు ఉద్యోగులు ఓట్లు వేసి గెలిపించాలని దక్షిణ మధ్య రైల్వే మద్దూర్ యూనియన్ సికింద్రాబాద్ డివిజనల్ సెక్రెటరీ పి.రవీందర్ రైల్వే కార్మికులకు పిలుపునిచ్చారు. సోమవారం బెల్లంపల్లి పట్టణంలో ని రైల్వే స్టేషన్ లో పలు విభాగాల్లో పర్యటించి ఎన్నికల ప్రచారంలో పాల్గొని ప్రసంగించారు.వచ్చేనెల డిసెంబర్ 4,5,6 తేదీల్లో జరగనున్న రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల్లో రైల్వే కార్మికులు ఉద్యోగులు తమ సంఘానికి ఓట్లు వేసి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో రైల్వే కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు 100 సంవత్సరాలుగా పోరాడుతున్న దక్షిణ మధ్య రైల్వే మద్దూర్ యూనియన్ పోరాడుతుందని ఆయన తెలిపారు.రైల్వే శాఖను ప్రైవేటు పరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సికింద్రాబాద్ డివిజన్లో 20వేల మంది రైల్వే కార్మికులు ఉద్యోగాలు పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఈ సందర్భంగా రామగుండం బ్రాంచ్ సెక్రటరీ రవీందర్ ఆద్వర్యంలో ఈ బ్రాంచ్ లోని కరీంనగర్ సెక్షన్ నుండి సంఘ్ ఆక్టివ్ మెంబెర్స్ పయ్యావుల నరేష్ సాంబరాజు, శంకర్ రెడ్డి మరి కొంతమంది నాయకులు మజ్దూర్ యూనియన్ లో చేరారు. ఈ కార్యక్రమంలో సంఘం జోనల్ వర్కింగ్ కమిటీ మెంబెర్ నవనీత్ సింగ్, బెల్లంపల్లి బ్రాంచ్, ఛైర్మెన్ నాగరాజు,సెక్రెటరీ జి సాంబశివుడు, రామగుండం బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ అరవింద్, ట్రెజరర్ మోసెస్ కరీంనగర్ డెలిగేట్ పెద్ది శ్రీను, మజ్దూర్ ఆక్టివ్ మెంబెర్స్ సందీప్, గౌతమ్ పాల్గొన్నారు.

## గుండె పోటుతో బిజెపి బెల్లంపల్లి టౌన్ వైస్ ప్రెసిడెంట్ మృతి

**బెల్లంపల్లి, నవంబర్ 25, సూర్య మేజర్ న్యూస్:**

బీజేపీ బెల్లంపల్లి టౌన్ వైస్ ప్రెసిడెంట్ అడిచెర్ల రాంచందర్ సోమవారం తెల్లవారు జామున ఆరు గంటల ప్రాంతంలో గుండె పోటుతో మృతి చెందారు.పట్టణంలోని కాంట్రాక్టర్ బస్తీకి చెందిన రాంచందర్ కు తెల్లవారు జామున ఐదు గంటల ప్రాంతం లో గుండె పోటు రావడంతో కుటుంబీకులు స్థానిక ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకు వెళ్లారు. చికిత్స పొందుతూ ఉదయం 6బీ30 గంటల ప్రాంతంలో మృతి చెందారు మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.ఆయన మృతి చెందిన విషయం తెలియగానే బీ జె పీ టౌన్ ప్రెసిడెంట్ ధార కళ్యాణి,రాష్ట్ర సీనియర్ నాయకుడు రేవెల్లి రాజలింగు ఆయనకు నివాళులర్పించారు.

## సీతారామచంద్రస్వామి ఆలయంలో రిటైర్డ్ జడ్జిల పూజలు

**జన్నారం, నవంబర్ 25, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం తిమ్మాపూర్ లో శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయంలో సోమవారం రిటైర్డ్ జడ్జిలు చంద్రయ్య, సత్యనారాయణ లు పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో గల మరో గదిలో శివుని విగ్రహంతో పాటు, సత్యనారాయణ స్వామి విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంలో రిటైర్డ్ జడ్జిలు పాల్గొని పూజలు చేశారు. వారి వెంట స్థానిక నాయకులు చిందం చంద్రయ్య, భూమన్న, తదితరులు ఉన్నారు.



### సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన

## ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

**కుంటాల,నవంబర్ 25,సూర్య మేజర్ న్యూస్**

కుంటాల మండలంలోని అందాకుర్ గ్రామానికి చెందిన పురుషోత్తం,దేవ్ రావు అను లబ్ధిదారునికి 60 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు



పటేల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కుంటాల మండల నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## రైతులకు కనీస మద్దతు ధర చట్టం చేయాలి

**భైంసా టౌన్,నవంబర్ 25,సూర్య మేజర్ న్యూస్**

రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన అన్ని పంటలకు కనీస మద్దతు ధర చట్టం అమలు చేయాలని,కార్మిక హక్కుల కాపాడాలని అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకేఎంఎస్ )రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.రాజు డిమాండ్ చేశారు.నవంబర్ 26 నాడు దేశవ్యాప్తంగా జరిగే



ప్రజా,రైతు,కార్మిక నిరసన కార్యక్రమం విజయవంతం చేయాలని సోమవారం భైంసా లో ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం 13 నెలల ఢిల్లీ రైతు దిగ్బంధనం ముగింపు సందర్భంగా రైతాంగానికి ఇచ్చిన లిఖితపూర్వక హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.రైతులు తాము చెమటోడ్చి పండించిన పంటలకు మాత్రమే గిట్టుబాటు ధర అడుగుతున్నారని,కానీ కేంద్ర ప్రభుత్వం మాత్రం రైతాంగాన్ని ముంచుతూ,కార్పొరేట్ శక్తులకు రైతుల యొక్క రక్త మాంసాలను అమ్మాలని చూస్తున్నదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఐఎఫ్టియు జిల్లా ప్రధనకార్యదర్శి ఎం.హరిత, టి యు సి ఐ అధ్యక్ష,కార్యదర్శులు ఏం.బక్కన్న,రామ్ లక్ష్మణ్ లు మాట్లాడుతూ కార్మిక విధానాలపై మోడీ ప్రభుత్వం పెట్టుదారులకు అనుకూలంగా ఉంటుందని,కార్మిక హక్కులు కలరాస్తున్నదని, కార్మికుల,రైతుల యొక్క సమస్యలు పరిష్కారం చేసే వరకు ఉద్యమం కొనసాగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సందేశ్,విఠల్,హాజీ, కలిప్,రైతులు, కార్మికులు పాల్గొన్నారు.

## ఆదివాసీ నేతకు నివాళులు అర్పించిన ఆదివాసి సేన నాయకులు.

**గుడిహత్నూర్,నవంబర్ 25 మేజర్ సూర్య న్యూస్:**

ఇటివల మరణించిన ఆదివాసీ ఉద్యమ నేత ఉయిక సంజీవ్ కు ఆదివాసిసేన నాయకులు సోమవారం మండల కేంద్రంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళుల అర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసీ సేన జిల్లా అధ్యక్షుడు రాయిసిడం జంగు పటేల్ మాట్లాడుతూ తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉయిక సంజీవ్ మరణం ఆదివాసీలకు తీరని లోటని అన్నారు. అతను ఆదివాసీ సమాజం కోసం 30 సంవత్సరాలు సేవలు అందించి, నిరంతరం ఆదివాసీ హక్కుల కోసం పోరాడుతూ ఉద్యమాన్ని ఉధృతం చేస్తూ ఉండే వారిని అన్నారు. అను నిత్యం పోరాటం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సేన ముఖ్య సలహాదారులు ఉయిక లక్ష్మణ్, ఆదివాసీ విద్యార్థి సేన జిల్లా కన్వీనర్ చత్రుఘున్,ఆదివాసి సేన మండల అధ్యక్షులు సేడ్మకి భీంరావ్, రైతు సేన మండల ప్రధాన కార్యదర్శి వేడ్మ చంపత్ రావు, తోడషం లక్ష్మణ్, కోశాధికారి సలాం జాకు, టేకం భీంరావ్, మడావి జంగు, కోట్నక గోవింద్, కుంరం విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## ఒత్తిడిని జయించేందుకు

# యోగ ఒక్కటే పరిష్కారం

### - మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు

**మందమర్రి, నవంబర్ 25, సూర్య మేజర్ న్యూస్.**

యోగ ద్వారా ఒత్తిడిని జయించేందుకు యోగ ఒక్కటే మార్గమని, ఒత్తిడిని జయించడం ద్వారా అనారోగ్యం దరి చేరదని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మున్సిపల్



కార్యాలయం ఆవరణలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో ఆయుష్ సంస్థ ప్రారంభించిన ఉచిత యోగా శిక్షణా తరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరు తమ దిన చర్యలో యోగాసనాలు సాధన చేయడం ద్వారా శరీరానికి ఉత్తేజం కలుగుతుందని ఆన్నారు. ఆయుష్ సంస్థ నియమించిన యోగ టీచర్లు ఉదయం 6 నుండి 7 గంటల వరకు, సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు ఉచిత యోగ శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందని, యోగ తరగతులను పట్టణ ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని



ఆరోగ్యాన్ని పెంపొందించు కోవాలని సూచించారు. అంతేకాకుండా ప్రభుత్వం అందజేస్తున్న ఆయుర్వేద వైద్యశాల సేవలను కూడా వినియోగించుకొని ప్రజలందరు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయుర్వేద డాక్టర్ నీరజ మాట్లాడుతూ పట్టణ ప్రజలు యోగ తరగతులను సద్వినియోగం చేసుకొని ఆరోగ్య నియమాలను పాటిస్తూ, దీర్ఘకాలం మందులు లేకుండా జీవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పాత బస్టాండ్ వ్యాపార సంఘం అధ్యక్షులు వడ్లకొండ కనకయ్య, బర్ల సదానందం, పట్టణ ప్రముఖులు నాకోటి వెంకటేశ్వర్లు,కొంపల్లి రమేష్ కుమార్, తుంగపిండి రాజేష్, అబ్బాస్, యోగా శిక్షకులు రామ్మోహన్, శైలజ, రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 27న జాతీయ లోక్ అదాలత్ సన్నాహక సమావేశం

### - జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం. వి. రమేష్

**ఆసిఫాబాద్, 25 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో డిసెంబర్ 14వ తేదీ ఉదయం 10:30 గంటలకు జిల్లా కేంద్రంలోని కోర్టు భవనం ఆవరణలో జరగనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమానికి గాను ఈనెల 27వ తేదీ సాయంత్రం 5 గంటలకు కోర్టు భవనంలో సన్నాహక సమావేశం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం.వి. రమేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. లోక్ అదాలత్ కార్యక్రమంలో క్రిమినల్, సివిల్, ప్రీ లిటిగేషన్, బ్యాంకింగ్, విద్యుత్, భూతగాదాలు, వివాహ, కుటుంబ కేసులు, వాహన ప్రమాదాలు, చిట్ ఫండ్, చెక్ బౌన్స్ ఇతర కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు తమ పరిధిలోని కేసుల పూర్తి వివరాలతో సన్నాహక సమావేశానికి హాజరు కావాలని తెలిపారు.

## స్కౌట్స్ అండ్ గైడ్స్‌తో విద్యార్థులకు క్రమశిక్షణ అలవడుతుంది

### - ఏరియా జిఎం దేవేందర్

**మందమర్రి, నవంబర్ 25, సూర్య మేజర్ న్యూస్.**

స్కౌట్స్ అండ్ గైడ్స్ ద్వారా విద్యార్థి దశలోనే విద్యార్థులకు దేశభక్తి, క్రమశిక్షణ అలవడుతుందని సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ ఆన్నారు. పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో సోమవారం ఏర్పాటుచేసిన స్టాండర్డ్ జడ్జింగ్ క్యాంప్




స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యక్రమాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడుతూ పిల్లలలో క్రమశిక్షణను పెంపొందించి దేశంపట్ల భక్తిశ్రద్ధల తో పాటు స్కౌటింగ్ స్కిల్స్, టీం వర్క్, ఆత్మ విశ్వాసం పెంపొందించు కోవడం లాంటివి శిక్షణ శిబిరంలో నేర్చుకోవడానికి ఎంతగానో ఉపయోగ పడుతుందని ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం తెలిపారు. సోమవారం నుండి మూడు రోజుల వరకు నిర్వహించనున్న కార్యక్రమంలో గోదావరిఖని, శ్రీరాంపూర్, మందమర్రి, గోలేటి, నుండి 65 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్



శ్యాంసుందర్, సింగరేణి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు పురుషోత్తం, మాస్టర్స్ భాస్కర్, శక్తి కుమార్ పొద్దర్, కృష్ణ కుమార్, శ్రీనివాస్, శ్రావణ్, కల్పలత, కరిష్మా, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదివాసి ఉద్యమ నేత ఉయ్కె సంజీవ్ సంస్మరణ సభ

**అదిలాబాద్ టౌన్,సూర్య మేజర్ న్యూస్**

ఆదివాసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన ఉద్యమనేత సంజీవ్ అనారోగ్యంతో ఈనెల 24న ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ అసువులు బాషారు. ఆయన అంతక్రియలు బేల మండలంలోని సాంగ్వి గ్రామంలో ఆదివాసి ప్రజలు ఉద్యమ సహచరులు బంధుమిత్రులు వివిధ పార్టీల నాయకులు పెద్ద మొత్తంలో తరలివచ్చి ఆయన అంతిమయాత్రలు పాల్గొని ఆయనకు విప్లవ జోహార్లు అర్పించారు. సంజీవ్ దాదా అమర హై సంజీవ్ ఆశయాలను కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేసి, సంజీవ్ దాదాకు నివాళులు అర్పించారు. ఆదివాసి ఉద్యమ నేత సంజీవ్ అకాల మరణానికి ఆదివాసీలు వేదకు గురయ్యారు. ఆయనకు నివాళులర్పించేందుకు అదిలాబాద్‌కు కేంద్ర బిందువుగా ఉన్న ఉట్నూరులో కొమురం భీం కాంప్లెక్స్ మీటింగ్ హాల్లో డిసెంబర్ 1న సంస్మరణ సభ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.




## సిసి రోడ్ల నిర్మాణానికి కోటి రూపాయల నిధులు మంజూరు

### -ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**భైంసా రూరల్,నవంబర్ 25,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలంలోని కామోల్,మాంజ్రీ,బిజ్జుర్,కుంసర్, గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో సి.సి.రోడ్ల నిర్మాణానికి కోటి రూపాయల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తెలియజేశారు. సోమవారం తన నివాసంలో భైంసా మండల



నాయకులకు ప్రొసీడింగ్ పత్రాన్ని అందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వమన్నారు.ప్రతి గ్రామంలో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టి గ్రామాలను అభివృద్ధి చేయడమే తన ధ్యేయమన్నారు.త్వరలో మరిన్ని నిధులు మంజూరు కాన్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అబ్దుల్ రజాక్,మాజీ వైస్ ఎంపిపి నర్సారెడ్డి,నాయకులు సోలంకి భీమ్ రావు, బిజెపి మండల అధ్యక్షులు భూమేష్,మాజీ ఎంపిటిసిలు ప్రతాప్ సింగ్,వెంకట్ రెడ్డి,బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

**అదిలాబాద్ టౌన్,సూర్య మేజర్ న్యూస్**

ధర్మ సమాజ్ పార్టీ ఆదిలాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ ఏవోకు పేద మధ్యతరగతి వర్గాలైన బిసి ఎస్సీ ఎస్టీ ఈ బిసి ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా డిఎస్పి అధ్యక్షులు గణేష్ మహారాజ్ మాట్లాడుతూ. తెలంగాణలో 90% పైగా పేద మధ్యతరగతి వర్గాలైన ఎస్సీ ఎస్టీ బీసీ ఈ బీసీ ప్రజలు ఉన్నారని అన్నారు, వారు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు విద్యా వైద్యం భూమి ఇల్లు ఉపాధి ఈ ఐదు సమస్యలను పరిష్కరించడం ద్వారా తెలంగాణ ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవిస్తారని అన్నారు. ఈ ఐదు పథకాలకు పూలే అంబేద్కర్ సాహు మహారాజ్ ల పేర్లు పెట్టి ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మణ్ వెంకటేష్ గణేష్ నవీన్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## జైనథ్ మండల కేంద్రంలో ఘోర రోడ్డు ప్రమాదం

**అదిలాబాద్ టౌన్,సూర్య మేజర్ న్యూస్**

జైనథ్ నిరాల మధ్యలో గల ప్రధాన రహదారిపై ఆదిలాబాద్ నుండి చంద్రపూర్ వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఎదురుగా వస్తున్న మోటార్ సైకిల్ ఢీకొట్టడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా ఒకరు తీవ్ర




గాయాలతో రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. మృత్యులు జిల్లా కేంద్రంలోని ఖానాపూర్ వాసులుగా పోలీసులు గుర్తించారు .ప్రమాదంలో మృతి చెందిన షేక్ అలీ (58) సంవత్సరాలు, ఈ జహాన్ నాలుగు సంవత్సరాలగా పోలీసులు గుర్తించారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రికి తరలించారు.